అనాథ పిల్లలను తల్లిదండ్రులుగా లాలించాలి

చిన్నారిని లాలిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం, జనవరి 31: తల్లిదండ్రులకు భారమై...పెంచి పోషించలేక అనాథలుగా వదిలేసిన చిన్నారులు, అంగవైకల్యం, చెవిటి, మూగతో చేరిన వారిని భద్రాచలం శిశుగృహ నిర్వాహకులు తల్లిదండ్రులుగా మారి లాలించి పెద్ద చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని శిశుగృహ అనాథ పిల్లల ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఆశ్రమంలో పరిసరాలు, పిల్లలకు అందుతున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనాథ పిల్లలను పెంచి పోషించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పిల్లలకు అనాథలం అనే భావన వారి మనస్సుల్లో కలగకుండా ప్రేమానురాగాలు చూపించాలని సిబ్బందికి సూచించారు. ఆశ్రమంలో చేర్పించడమే అధికారుల పని కాదని, ఇక్కడ వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరాతీయాలన్నారు. కార్యక్రమంలో డీసీపీవో హరికుమారి, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించాలి

అధికారులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

కరకగూడెం, జనవరి 31: మండలంలోని చిరుమళ్ల గ్రామంలో గిరిజనులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే సమ్మక్క-సారలమ్మ జాతరలో పూజారులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పబడ్బంధిగా ఏర్పాట్లు నిర్వహించాలని ఐటీడీఏ పీవో రాహుల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్‌లో కరకగూడెం మండలంలోని అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్దెల వద్ద నుంచి పరిసరాల చుట్టూ విద్యుత్, శానిటేషన్, తాగునీరు, భక్తులకోసం టెంట్లు, స్నానాలు ఆచరించే భక్తులు దుస్తులు మార్చుకునేందుకు తాత్కలిక శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ జాతరలో అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగప్రసాద్, ఎంపీడీవో దేవర కుమార్, విద్యుత్ ఏడీ వేణు, డీఈ మధుకర్, ఏఈఈ యోగేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెల్లం ఆదివాసీల సంస్కృతి సంబురాలు

నృత్యాలు చేస్తున్న తెల్లం ఆదివాసీ మహిళలు

చర్ల, జనవరి 31: మండలంలోని దేవరపల్లిలో తెల్లం పరివార్ ఆదివాసీలు శుక్రవారం సంస్కృతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి అంతరించి పోకుండా వాటిని కాపాడుకునేందుకు ఆదివాసీలు నేటికి నాగరికత సంస్కృతి సంబురాలు నిర్వహిస్తున్నారు. సంబురాల్లో తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా నాలుగు రాష్ట్రాల ఆదివాసీలు పాల్గొన్నారు. జాతి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుకోవాలని తెల్లం ఆదివాసీ పెద్దలు అన్నారు. పలుప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీలు ఆడిపాడారు.

గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికసాయం

విద్యార్థులకు ఆర్థికసాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అశ్వాపురం, జనవరి 31: తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థికభారంతో చదువు కొనసాగిస్తున్న అశ్వాపురం జూనియర్ కళాశాల విద్యార్థులకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు సోమయ్య మాట్లాడుతూ ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆర్థిక సమస్యల కారణంగా విద్యాభ్యాసానికి దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా ఒక్కో విద్యార్థికి రూ.5వేలు అందజేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఒక్కో విద్యార్థికి రూ.2వేలు చొప్పున 24 మందికి అందజేసినట్లు తెలిపారు. 70శాతం మార్కులు సాధించిన విద్యార్థులందరికీ బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు, పేస్కేల్ విడుదల చేయాలి

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

అశ్వాపురం, జనవరి 31: మూడు నెలల పెండింగ్ వేతనాలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన పే స్కేల్ హామీని వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తొలుత డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో గంటా వరప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీవో సీతారామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి గత మూడు నెలల పెండింగ్ వేతనాలు, పే స్కేల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈసీ విజయకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ కాంతారావు, వెంకటేశ్, స్వరూపరాణి, కంప్యూటర్ ఆపరేటర్లు నర్సింహారావు, రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు మంగపతి, నర్సింహరావు, వీరభద్రం పాల్గొన్నారు.

సేవలకు 'సెలవు'..!

సుదీర్ఘ కాలంపాటు సేవలందించిన అధికారులు, ఉద్యోగులు కొందరు.. ఉద్యోగ విరమణ రోజైన శుక్రవారం 'సెలవు' తీసుకున్నారు. వారిని అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ కాలంలో వారు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. విశ్రాంత జీవితమంగా సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

కొత్తగూడెం ప్రగతి మైదాన్: సన్మానిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

పోలీస్ అధికారులు..

కొత్తగూడెం ప్రగతి మైదాన్, జనవరి 31: పోలీస్ శాఖలో ఉద్యోగం విరమించిన అధికారులను ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలు అందించారు. సన్మాన గ్రహీతల్లో ఇల్లెందు ఏఎస్సై సర్వయ్య, మణుగూరు ఏఎస్సై నిజాం అలి, ఏఆర్ ఎస్సై ఓం ప్రకాశ్ మిశ్రా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు..

ఇల్లెందు రూరల్, జనవరి 31: ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు శుక్రవారం ఉద్యోగం విరమించారు. ఆయనను ఇల్లెందు ఏరియా జీఎం కృష్ణయ్య తన కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. అధికారులు నరసింహరాజు, రవికుమార్, ధనుంజయ్‌రెడ్డి, నాగరాజు నాయక్, అంజిరెడ్డి, దిలీప్‌కుమార్, రామదాసు, శివ, వీరకుమార్, నాగేశ్వరరావు, సాయి స్వరూప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పర్సనల్ జీఎం శ్రీనివాసరావు..

కొత్తగూడెం సింగరేణి, జనవరి 31: సింగరేణి పర్సనల్ విభాగం జీఎం (వెల్ఫేర్, ఆర్‌సీ) కె.శ్రీనివాసరావు శుక్రవారం ఉద్యోగం విరమించారు. ఆయనను సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జీఎం (పర్సనల్) కవితానాయుడు, డీజీఎం రాజేంద్రప్రసాద్ తదితరులు సన్మానించి వీడ్కోలు పలికారు. శ్రీనివాసరావును బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ రమేష్, చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి: సన్మానం అందుకుంటున్న పర్సనల్ జీఎం శ్రీనివాసరావు, ఇల్లెందు రూరల్: బొల్లం వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న జీఎం కృష్ణయ్య

పినపాక ఎంపీడీవోగా సునీల్‌శర్మ

పినపాక, జనవరి 31: పినపాక ఎంపీడీవోగా సునీల్‌శర్మ శుక్రవారం బాధ్యత లు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న రామకృష్ణ ఖమ్మం ఏపీడీగా బదిలీపై వెళ్లారు. బూర్గంపహాడ్ ఎంపీవోగా పనిచేస్తున్న సునీల్‌శర్మకు పినపాక ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. ఎంపీడీవోను ఎంపీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

మణుగూరు టౌన్, జనవరి 31: మణుగూరు లోని అశోక్‌నగర్‌లోగల ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏఎస్‌డబ్ల్యూవో హనుమంతరావు సస్పెండ్ చేశారు.

జాతీయస్థాయిలో మణుగూరు ఉపాధ్యాయుడి ప్రతిభ

వీవీ కోటేశ్వరరావు

మణుగూరు టౌన్, జనవరి 31: 'మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సైబర్ సెక్యూరిటీ పోటీల్లో మణుగూరులోని రామానుజవరం ఉన్నత పాఠశాల బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు వీవీ కోటేశ్వరరావుకు సైబర్ అవేర్‌నెస్ టేల్స్ విభాగంలో రాష్ట్ర ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఫిబ్రవరిలో జాతీయ స్థాయి వేదికపై ఈ అవార్డును స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావుకు ఎంతవో అధికారి స్వర్ణోజ్యోతి, కాంప్లెక్స్ హెచ్ఎం నాగశ్రీ, ఎం.శ్రీలత, యశోద, ఉపాధ్యాయులు అభినందించారు.

బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

పీవో రాహుల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎంహెచ్‌వో, రోగులకు మందులు ఇస్తున్న వైద్య సిబ్బంది

పర్ణశాల, జనవరి 31: మండలంలోని గౌరారం బాలికల ఆశ్రమ పాఠశాలలో భద్రాచలం ఐటీడీఏ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం ప్రారంభించారు. శిబిరంలో 570 మందికి వైద్యపరీక్షలు చేశారు. 52 మంది గర్భిణులకు స్కానింగ్, ల్యాబ్ టెస్టులు, 40 మంది టీబీ అనుమానితులను పరీక్షించి మందులు అందజేశారు. అనంతరం డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీవో మాట్లాడారు. ఏజెన్సీ గ్రామాల్లో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఏజెన్సీ గిరిజనులకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ రేణుకారెడ్డి, స్త్రీల వైద్య నిపుణులు సాత్విక, కంటి వైద్య నిపుణులు వినయ్‌కుమార్, పిల్లల వైద్యులు మానిక, చర్మ వ్యాధి నిపుణులు నాని, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సచిన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

టాస్‌వేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి, క్రికెట్ ఆడుతున్న డీఎస్పీ

మణుగూరు టౌన్, జనవరి 31: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు రెండింటిని సమానంగా తీసుకోవాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. పున్నం లక్ష్మీ మెమోరియల్ ఆధ్వర్యంలో మణుగూరు స్టోర్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం డీఎస్పీ ప్రారంభించారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతీరోజు ప్రాక్టీస్ చేయడం వల్ల క్రీడల్లో మంచి పట్టు సాధించడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్క క్రీడాకారుడు స్నేహపూర్వకంగా తోటి జట్లతో మెలిసి క్రీడలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అన్నారు. నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. తొలి బ్యాటింగ్ చేసి అందరికీ స్ఫూర్తిని నింపారు. నేతాజీ వాకర్స్ టీమ్ తరపున రూ.5 వేలు బహుమతి కింద ప్రకటించారు. కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీశ్‌కుమార్, మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్, కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, సాబీర్‌పాషా, స్పాన్సర్లు నవీన్‌బాబు, యూసుఫ్ షరీఫ్, ఆర్గనైజర్లు ఉమా మాస్టర్, శశికిరణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

'మాతృభాష అమ్మలాంటిది'

భద్రాచలం, జనవరి 31: మాతృభాష అంటి తల్లిలాంటిదని తొలిపలుకులు, తొలి అడుగులు అక్కడ నుంచి ప్రారంభమవుతాయని సీనియర్ తెలుగు ఉపాధ్యాయుడు, కవి గాదె తులసీదాస్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో హెచ్ఎం లీలా ఆధ్వర్యంలో తెలుగుభాషపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తులసీదాస్ మాట్లాడుతూ భాష అనే వాహనానికి రూపం, అర్థం, భావ సౌందర్యం వంటివని అన్నారు. తెలుగుభాషలోని 54 అక్షరాల ప్రాధాన్యతను అక్షర వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు. తెలుగుభాషలో ఎందరో కవులు తమ రచనలు, సాహిత్యం,ఉపన్యాసాల ద్వారా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మాతృభాషను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని, పరభాష మన జీవితాన్ని ముందుకు నడిపించినా అమ్మభాషగా పేరున్న తెలుగుభాషే మన జీవితానికి తొలిమెట్టని పేర్కొన్నారు. అనంతరం తులసీదాస్‌ను పాఠశాల అధ్యాపక బృందం సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర పంటల సాగుపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

దమ్మపేట, జనవరి 31: మండలంలోని అల్లిపల్లి పంచాయతీలోగల ఆలపాటి రామచంద్రప్రసాద్ ఆయిల్‌పాం తోటను ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. ఆయిల్‌పాం అంతర పంటల సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రామచంద్రుడు, సరోజిని, కిషోర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జనవరి 31: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

3నుంచి ముత్యాలమ్మ జాతర

మాట్లాడుతున్న జాతర కమిటీ నిర్వాహకులు

దుమ్ముగూడెం, జనవరి 31: దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నదీతీరాన కొలువైన శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు జాతర నిర్వహించనున్నట్లు ముత్యాలమ్మ జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి సతీశ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. జాతర జరుగుతున్న 9 రోజులూ భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు తాళ్లపూడి నాగేశ్వరరావు, మామిడి గణేశ్, కరుకు నర్సింహారావు, పెద్దమల్లూరు, వినోద్ పాల్గొన్నారు.

చక్కటి చదువుతో ఉజ్వల భవిత

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య

ఇల్లెందు రూరల్, జనవరి 31: విద్యార్థులు చక్కగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై.చిన్నప్పయ్య అన్నారు. అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా గుండాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో శుక్రవారం మాట్లాడారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని, నాణ్యమైన విద్య అందుతుందని, బాల బాలికలకు వేర్వేరుగా వసతి సదుపాయాలు ఉన్నాయని, బస్ పాస్ ఉంటుందని, స్కాలర్‌షిప్ వస్తుందని, క్రీడల్లో నైపుణ్య శిక్షణ ఇస్తామని, పెద్ద గ్రంథాలయం ఉందని వివరించారు. విద్యార్థులు మొదటి ఆప్షన్‌గా ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు 'స్మార్ట్ రెగ్యులేటర్ ప్రాజెక్టు'

రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంటున్న ఇల్లెందు సింగరేణి హైస్కూల్ విద్యార్థి సంతోశ్‌కుమార్

కొత్తగూడెం సింగరేణి, జనవరి 31 : సింగరేణి హైస్కూల్ పదో తరగతి విద్యార్థి సంతోశ్ కుమార్ రూపొందించిన స్మార్ట్ రెగ్యులేటర్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండో బహుమతి సాధించి దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. కాగా.. జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైన సంతోశ్‌కుమార్‌ను, గైడ్ టీచర్ ధనలక్ష్మిని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ అభినందించారు.

పాము కలకలం

పామును పట్టుకున్న ప్రదీప్

అశ్వారావుపేట, జనవరి 31:ప్రభుత్వ కార్యాలయంలో ఓ పాము.. కలకలం సృష్టించింది. స్థానిక మిషన్ భగీరథ కార్యాలయం తాళాలను శుక్రవారం ఉదయం అటెండర్ తీసి తలుపులు తెరిచారు. ఎదురుగా సుమారు ఐదు అడుగుల పొడవున్న జెర్రిగొడ్డు పాము కనిపించింది. ఆ అటెండర్ భయంతో బయటకు పరుగెత్తి, అధికారులకు సమాచారమిచ్చారు. అటవీ అధికారులు మక్కినవారిగూడెం నుంచి స్నేక్ స్నాచర్ ప్రదీప్‌ను రప్పించారు. ఆయన ఆ పామును పట్టుకుని సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వదిలారు.

రేపు బీఆర్ఎస్ యువజన విభాగం సమావేశం

మణుగూరు టౌన్, జనవరి 31: బీఆర్ఎస్ యువజన విభాగం మణుగూరు పట్టణ, మండల నాయకుల, కార్యకర్తల సమావేశం ఆదివారం మణుగూరులోని తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ యువజన విభాగం నాయకుడు బోశెట్టి రవిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరవుతారని, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎలక్షన్ డీటీగా హుస్సేన్

అశ్వారావుపేట, జనవరి 31: ఎలక్షన్ డీటీగా ఎస్‌డీ హుస్సేన్ శుక్రవారం విధుల్లో చేరారు. ఆయన ఖమ్మం నుంచి బదిలీపై వచ్చారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి.కృష్ణప్రసాద్‌కు రిపోర్ట్ చేశారు. ఇప్పటి వరకు ఎలక్షన్ డీటీగా అదనపు బాధ్యతలను రెగ్యులర్ డీటీ రామకృష్ణ నిర్వహించారు.

'యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్'పై అవగాహన

ఇల్లెందు రూరల్, జనవరి 31: సవాళ్లను ఎదుర్కోగలిగే సామర్థ్యాన్ని, శక్తిని 'యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్'(వైఎఫ్ఎస్ఐ) ఇస్తుందని మెంటర్ తెడేటి రాజు అన్నారు. ఇల్లెందులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆయన శుక్రవారం వైఎఫ్ఎస్ఐపై అవగాహన కల్పించారు.

2న 'పంచాయతీ వర్కర్స్' మహాసభలు

పాల్వంచ, జనవరి 31: తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా 2వ మహాసభలు ఫిబ్రవరి 2న పాల్వంచలో జరుగుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ చెప్పారు. పాల్వంచలో శుక్రవారం యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

'ప్రగతి వనం'లో నేడు యోగా శిబిరం

రామవరం, జనవరి 31: ఇటీవల ఆధునీకరించిన రుద్రంపూర్ ప్రగతి వనం పార్కులో శనివారం యోగా శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి ఏరియా జీఎం శాలెం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నేర్చుకోవాలనుకున్న వారు కొత్తగూడెం ఏరియా పర్సనల్ విభాగంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

మట్టి ట్రాక్టర్లు పట్టివేత

అశ్వారావుపేట, జనవరి 31: మండలంలోని అచ్యుతాపురం నుంచి నారంవారిగూడెం గ్రామానికి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై యయాతి రాజు శుక్రవారం స్వాధీనపర్చుకున్నారు. వాటిని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

రేపు బీఆర్ఎస్ యువజన విభాగం సమావేశం

మణుగూరు టౌన్, జనవరి 31: బీఆర్ఎస్ యువజన విభాగం మణుగూరు పట్టణ, మండల నాయకుల, కార్యకర్తల సమావేశం ఆదివారం మణుగూరులోని తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ యువజన విభాగం నాయకుడు బోశెట్టి రవిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరవుతారని, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఫిర్యాదులు ఏమైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో అందజేయండి

మణుగూరు టౌన్, జనవరి 31: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన గ్రామ వార్డుల నుంచి ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు రాత పూర్వకంగా ఫిర్యాదులు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచ్‌ల ఎన్నికల కంటే ముందు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, అందువల్ల ఫిర్యాదులు చేయాలనన్నారు.

కోలిండియా క్రికెట్ పోటీలకు ఎంపిక

లెనిన్‌బాబు

కొత్తగూడెం సింగరేణి, జనవరి 31: ఫిబ్రవరి 3 నుంచి 7వ తేదీ వరకు నాగ్‌పూర్‌లో జరిగే కోలిండియా స్థాయి క్రికెట్ పోటీలకు సింగరేణి కొత్తగూ డెం ఏరియాకు చెందిన సీనియర్ సెక్యూరిటీ గార్డ్ లెనిన్‌బాబు ఎంపికయ్యారు. ఆయన సింగరేణిలో చేరి న నాటి నుంచి ఇప్పటి వరకు 11సార్లు కోలిండి యా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. ఒక పబ్లిక్ సెక్టార్‌లో ఆడారు. కోలిండియా స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించారు. సింగరేణి జట్టులో ఆల్ రౌండర్‌గా ఆయనకు మంచి పేరుంది.